www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శనివారం 18, అక్టోబర్ 2025 | పేజీలు 4

## జర్నలిస్టులకు పక్కా ప్లాట్లు

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

2



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు..

# నేటి బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి




- సామాజిక న్యాయం కోసమే బంద్‌కు మద్దతు
- కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని పిలుపు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (మచ్చ శ్రావణ్ రాయపర్తి)-అక్టోబర్ 17:

**బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం** రిజర్వేషన్ల అమలుకు మద్దతుగా అక్టోబర్ 18వ తేదీన జరగబోయే రాష్ట్రవ్యాప్త బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుంది అని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి స్పష్టం చేశారు. సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణలో భాగంగానే కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకుందని ఆమె తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు పెంచేందుకు చారిత్రక నిర్ణయం తీసుకుందని, అయితే కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోవడం వల్ల ఈ అంశం పెండింగ్‌లో ఉందని ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. ఈ బంద్‌ను విజయవంతం చేసి, బీసీల న్యాయమైన మిగతా 2లో..

## వనపర్తికి రైలు మార్గం..



- డోర్నకల్-గద్వాల కొత్త రైల్వే లైన్‌కు సర్వే పూర్తి
- ఎమ్మెల్యే మేఘారెడ్డి


వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):

**రానున్న ఐదేళ్లలో వనపర్తికి రైలు** మార్గం సుగమం కానుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సికింద్రాబాద్ డివిజన్‌లోని డోర్నకల్, హైదరాబాద్ డివిజన్‌లోని శ్రీరామ్ నగర్ మధ్య కొత్త రైల్వే లైన్‌కు సర్వే పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. రైల్వే లైన్ ఏర్పాటుకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ఎంతో కృషి చేశారని ఆయన తెలిపారు. వనపర్తి మీదుగా వెళ్లే రైల్ గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్ సింగరేణి కాలరీస్ నుండి థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు ముడి మిగతా 2లో..

## సూర్య ఘర్‌తో డబ్బు ఆదా

తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ ఓరుగంటి సైదులు)-అక్టోబర్ 17:

**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్యఘర్** ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకొని డబ్బు ఆదా చేసుకోవచ్చని టీజీ రెడ్కో జిల్లా మేనేజర్ గంధం రాజేందర్ తెలిపారు. మండలంలోని హరిపిరాల గ్రామపంచాయతీ ఆవరణలో సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంపై శుక్రవారం రెడ్కో ప్రతినిధులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ మాట్లాడుతూ.. సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుతో సొంతంగా విద్యుత్‌ను ఉత్పత్తి మిగతా 2లో..





## వనపర్తికి రైలు మార్గం

(మొదటి పేజీ తరువాయి)

పదార్థాల సరఫరాకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. డోర్నకల్ స్టేషన్ సికింద్రాబాద్ విజయవాడ లైన్ మరియు మర్రిపేట్ దక్షిణ మధ్య రైల్వే లో సూర్యాపేట నల్గొండ కల్వకుర్తి నాగర్ కర్నూల్ వనపర్తి సికింద్రాబాద్ శ్రీరామ్నగర్ స్టేషన్ వరకు రైల్వే సేవలు ఉపయోగపడతాయని చెప్పారు. ఈ యొక్క రైలు మార్గం 304 కిలోమీటర్లు ఉండబోతున్నట్లు ఆయన తెలిపారు. వనపర్తి పట్టణం గుండా రైలు మార్గం ఏర్పాటుకు కృషిచేసిన ఎంపీ మల్లు రవికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### బీసీలకు 42% రిజర్వేషన్లు..

## రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్‌ను బలంగా వినిపించేందుకు కాంగ్రెస్ పార్టీలోని ప్రతి ఒక్కరూ, అన్ని శ్రేణుల నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆమె ఉద్ఘాటించారు. బీసీల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో రేపు జరగబోయే రాష్ట్ర బంద్ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొని, బీసీలకు న్యాయం జరిగే విధంగా పార్టీ యొక్క అంకితభావాన్ని ప్రజలకు తెలియజేయాలి మండలఅధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, టౌన్ అధ్యక్షులు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్ అధ్యక్షులు, మండల యూత్ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు అందరూ తమ మండల కేంద్రాల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొని, ఈ బంద్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు


## జర్నలిస్టులకు పక్కా ప్లాట్లు

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):** రెండేళ్లుగా ఇంటి స్థలాల కోసం ఎదురుచూస్తున్న వనపర్తి జిల్లా జర్నలిస్టులకు త్వరలో శుభవార్త అందనుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం జర్నలిస్టులు కలెక్టర్ ఆదర్శ్ సురభి కలిసి ప్లాట్ల అంశాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రాగానే జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలలో ప్లాట్లు ఇచ్చేందుకు అసైన్మెంట్ సబ్ కమిటీలో  చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని భరోసా కల్పించారు. కలెక్టర్ ఇచ్చిన తీపి కబురుతో జర్నలిస్టులకు దీపావళి వెలుగులు ముందే వచ్చినట్టు అయ్యాయి.

# రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి స్వాధీనం

- ఆక్రమణ చెరనుంచి రక్షించిన హైడ్రా

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–అక్టోబర్ 17:** హైడ్రా మరో భూమికి విముక్తి కలిగించింది. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని కుల్సుంపురాలో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 1.30 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ప్రజావసరాలకు ఈ భూమిని వినియోగించాలని గతంలో ప్రభుత్వం భావించింది.  మరోవైపు అశోక్ సింగ్ అనే వ్యక్తి దీన్ని తన భూమిగా చెబుతున్నాడు. ఈక్రమంలో సిటీ సివిల్ కోర్టు ప్రభుత్వానికి




అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ భూమిలో ఇప్పటికే రెండు సార్లు రెవెన్యూ అధికారులు ఆక్రమణ లను తొలగించారు. అయినా అశోక్ సింగ్ స్థలాన్ని ఖాళీ చేయడంలేదు. మరోవైపు ఖాళీ చేయించేందుకు ప్రయ త్నించిన అధికారులపై దాడులకు పాల్ప డ్డాడు. అశోక్ సింగ్‌పై లంగర్‌హౌస్, మంగళ్‌హాట్, శాహినాయత్‌గంజ్ పోలీసు స్టేషన్లలో 8కి పైగా కేసులు నమోదయ్యాయి. ఈ క ÷–రమంలో హైడ్రా అక్కడ కూల్చివేతలు చేపట్టి, భూమిని స్వాధీనం చేసుకుంది.

# ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వానికి లేఖ

- హైకోర్టుకు వివరించిన ఇసి తరపు లాయర్

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–అక్టోబర్ 17:** బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంపై ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం తరపు న్యాయవాది విద్యాసాగర్ హైకోర్టుకు తెలిపారు. ప్రభుత్వం నుంచి సమాధానం వచ్చిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలంటూ సురేందర్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని గత విచారణ సందర్భంగా ఆదేశించినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఇటీవల విడుదల చేసిన స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌ను నిలుపుదల చేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం రిజర్వేషన్లను మరోసారి ఖరారు చేయాల్సి ఉందన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి లేఖ కూడా రాశామని.. సమాధానం వచ్చిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామని వివరించారు. ప్రభుత్వం నిర్ణయం చెప్పడానికి 3 వారాల సమయం కావాలని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఈక్రమంలో ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు 2 వారాల గడువు ఇచ్చి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# మీ అబ్బాయికి ప్రమాదం జరిగింది

- వృద్ధురాలిని మోసం చేసి 35లక్షలు మాయం

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–అక్టోబర్ 17:** డిజిటల్ యుగం కావడంతో దొంగలు.. సైబర్ కేటుగాళ్ల అవతారం ఎత్తారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాల సంఖ్య బాగా పెరిగిపోతోంది. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా మన అకౌంట్లను ఖాళీ చేస్తున్నారు. చదువుకున్న వాళ్లు, వృద్ధులు, మహిళలు, యువకులు ఇలా అన్ని వర్గాల వారిని సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారు. 'మీ కొడుక్కి ప్రమాదం జరిగిందంటూ' తాజాగా ఓ మహిళ నుంచి లక్షల్లో డబ్బులను సైబర్ నేరగాళ్లు కాజేశారు. హైదరాబాద్ నగరంలో 61 ఏళ్ల వృద్ధురాలు నివాసం ఉంటుంది. ఆమె కొడుకు లండన్ నగరంలో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో తాజాగా స్టీవ్ అనే వ్యక్తి ఆ పెద్దావిడకు వాట్సాప్ కాల్ చేశాడు. తాను లండన్ లో వైద్యుడిగా పని చేస్తున్నాను అంటూ పరిచయం చేసుకున్నాడు. లండన్ విమానాశ్రయంలో ఆమె కుమారుడికి ప్రమాదం జరిగిందని, తలకు బలమైన గాయమైందని సైబర్ నేరగాళ్లు చెప్పారు. అంతేకాక లగేజ్ మిస్ అవ్వడంతో ఎలాంటి ఐడెంటిటీ లేదని, ఆసుపత్రిలో వైద్యులు చేర్చుకోవట్లేదని చెప్పిన నేరగాళ్లు ఆమెను భయపెట్టారు. దీంతో ఎలాగైనా తన కుమారుడికి చికిత్స అందించాలని విడతల వారీగా రూ. 35.23లక్షలు వృద్ధురాలు ఆ కేటుగాళ్లకు పంపింది. తన కొడుకు ఎలా ఉన్నాడో చూసేందుకు ఫొటో, వీడియో పంపించాలని కోరగా.. కాల్ చేసిన వ్యక్తి అందుకు ఒప్పుకోలేదు. అనుమానం వచ్చిన బాధితురాలు కుమారుడి నెంబర్ కు కాల్ చేసింది. తాను క్షేమంగా ఉన్నానని, ఎలాంటి ప్రమాదం జరగలేదని చెప్పడంతో మోసపోయానని గ్రహించిన వృద్ధురాలు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## అటవీ అధికారులపె గిరిజనుల దాడి

**భద్రాద్రి కొత్తగూడెం, (నేటి ఫోకస్‌న్యూస్)–అక్టోబర్ 17:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫారెస్ట్ సిబ్బందిపై ఆదివాసీ పోడు రైతులు శుక్రవారం వేట కొడవళ్లతో దాడి చేశారు. కరకగూడెం మండలం అశ్వాపురపాడు గ్రామం అటవీ ప్రాంతంలో దాడి చేశారు వలస ఆదివాసీ పోడు రైతులు. పోడు భూమిలో ఆదివాసీ గిరిజనులు హార్వేస్టర్ మిషన్ ద్వారా వరి పంట కోస్తుండగా ఫారెస్ట్ అధికారులు అడ్డుకున్నారు. దీంతో అధికారులపై ఆగ్రహంతో వలస ఆదివాసీ గిరిజనులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు గోవింద్, కోటేష్‌కి గాయాలయ్యాయి. గాయాలైన అధికారులకి స్థానిక ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. దీనిపై అధికారులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# 'సూర్య ఘర్'తో డబ్బు ఆదా

(మొదటి పేజీ తరువాయి)

చేసి బిల్లుల భారాన్ని తగ్గించుకునేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. జాతీయ స్థాయిలో నేషనల్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ(ఎన్‌పీఐఏ), రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీలు(ఎస్ఐఏ) ఈ పథకాన్ని అమలు చేస్తాయని తెలిపారు. ప్రజలు పెద్దఎత్తున ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. సూర్యఘర్ యోజన కింద 2 కిలోవాట్ సామర్థ్యం గల సిస్టమ్‌లకు సోలార్ యూనిట్ ధరలో 60 శాతం, 2 నుంచి 3 కిలోవాట్ సామర్థ్యం సిస్టమ్‌లకు అదనపు సిస్టమ్ ఖర్చులో 40 శాతం సబ్సిడీని, 3 కిలోవాట్ వరకూ రూ.78 వేల వరకూ కేంద్ర ప్రభుత్వం రాయితీగా అందిస్తుందన్నారు. దరఖాస్తుదారులు సోలార్ ప్యానెళ్లను అమర్చుకోవడానికి అనువైన పైకప్పు ఉన్న ఇల్లు, విద్యుత్ కనెక్షన్ కలిగి ఉండాలన్నారు. గృహాలతో పాటు ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, కళాశాలలు తదితర వాటిపై సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. దరఖాస్తు చేయాలనుకునేవారు www.Pmsuryaghar.gov.in ను సందర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ నవీన్ కుమార్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి దేవయ్య, స్థానికులు పాల్గొన్నారు.

# సాక్షి మీడియాపై వేధింపులు ఆపాలి

-ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛను హరింపజేస్తే ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవు.

-జర్నలిస్టులపై, మీడియాపై అణిచివేత చేస్తే జర్నలిస్టులం సంఘటితంగా ఉద్యమిస్తాం.

-వనపర్తి సాక్షి జిల్లా ఇన్చార్జ్ బోలెమోని రమేష్, టియుడబ్ల్యూజే హెచ్-143 జిల్లా అధ్యక్షులు బక్షి శ్రీధర్ రావు.

-వనపర్తి కలెక్టరేట్ ముందు ధర్నాలో పాల్గొన్న వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, కుల ప్రజా సంఘాల నాయకులు.



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:
ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛను హరింపజేస్తే ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని సాక్షి జిల్లా ఇన్చార్జి బొలెమోని రమేష్,టీయూడబ్ల్యూజే హెచ్ – 143 వనపర్తి జిల్లా అధ్యక్షులు బక్షి శ్రీధర్ రావులు హెచ్చరించారు. శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ ముందు సాక్షి పత్రిక, మీడియాపై ప్రభుత్వం చేస్తున్న దాడులను ఖండిస్తూ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్ నాయకులు , ప్రజా సంఘాల నాయకులు, వర్కింగ్ జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని పత్రిక స్వేచ్ఛ హరింప చేస్తే సహించబోమని నినాదం చేస్తూ ముక్తకంఠంతో సంఘీభావం తెలిపి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. రాజ్యాంగంలో కల్పించిన స్వేచ్ఛను హరింప చేసిన వారిపై, వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలతో అక్రమ కేసులు మీడియాపై గొడ్డలి పెట్టు వంటి చర్యలని వారు మండిపడ్డారు. నిజాలు నిర్భయంగా రాస్తూ వాస్తవాలను పత్రిక కథనాలతో ప్రచురిస్తే ప్రజలకు మేలు జరగడంతో పాటు ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుగా మీడియా వ్యవస్థ నడుస్తుందని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంలో మీడియా ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న అధికారంలో ఉన్న ప్రభుత్వాలు చేస్తున్న ఆగడాలు కొనసాగని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ పత్రికలు నిర్విరామంగా నడుస్తాయని, భూగోళంలో సూర్యుడు ఎంత ప్రకాశవంతంగా వెలుగొందుతాడో అంతే రీతిలో ప్రజల పక్షాన నిరంతరంగా మీడియా వ్యవస్థలు నడుస్తాయన్నారు. అధికారం ఉందని మీడియాపై, జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టి హింసించడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో వివిధ దినపత్రికల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్ల పునరుద్ధరణకు 80 కోట్లు మంజూరు :ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:
వనపర్తి నియోజకవర్గ పరిధిలో రోడ్ల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం 80 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర క్యాబినెట్ గురువారం జరిపిన సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం తెలిపిందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పదివేల కోట్ల రూపాయల వ్యయంతో 6000 కిలోమీటర్ల మేర రోడ్ల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని అందులో భాగంగానే వనపర్తి నుంచి గోపాల్పేట, బుద్ధారం గండి వరకు 51. 54 కోట్లు, వనపర్తి–ఆత్మకూర్ – రాజపేట మార్గం కు 12.82 కోట్లు వనపర్తి–చిట్యాల మీదుగా బుద్ధారం రహదారికి 14.68 కోట్లు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. ఈ నిధుల మంజూరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా వారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీ సంఘాల బంద్ ను విజయవంతం చేయండి

బీసీలను దగా చేస్తున్న ప్రభుత్వాలను గద్దె దించాల్సిందే

బిసి జాయింట్ యాక్షన్ కమిటీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు పుట్ట వెంకన్న

మాడ్గులపల్లి అక్టోబర్ 17 (ఫోకస్ న్యూస్):



బీసీలకు 43 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించే బంద్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని,తెలంగాణ రాష్ట్రం లో బీసీలను మోసం చేస్తున్న ప్రభుత్వాలను స్థానికసంస్థల ఎన్నికలలో బుద్ధి చెప్పాలని, బిసి జాయింట్ యాక్షన్ కమిటీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు పుట్ట వెంకన్న గౌడ్ అన్నారు.ఎన్నికల సందర్భంగా బీసీలపై మొసలి కన్నీరు కార్చి ఎన్నికల తర్వాత బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి అడ్డుపడుతున్న ప్రభుత్వాలను ఎక్కడికక్కడ నిలదీయాలని స్థానికసంస్థల ఎన్నికలలో బీసీలందరు ఏకతాటిపై ఉండి రిజర్వేషన్ కు ఆటంకం కలిగిస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు.నల్లగొండ జిల్లా కేంద్రంలో బీసీ యాక్షన్ కమిటీ తో పాటు వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు యువజన విద్యార్థి సంఘాలు బంద్ కు మద్దతుగా ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు.శనివారం నిర్వహిస్తున్న బీసీ బంద్ లో సబ్బండ వర్గాలు పాల్గొని విజయవంతంచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# జర్నలిస్ట్ షాహిద్ షోయబుల్లా ఖాన్ 105 వ జయంతి వేడుకలు



ఫోకస్ న్యూస్ ప్రతినిధి : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ అక్టోబర్. : 17
తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం పాలనలో రజాకార్ల కు వ్యతిరేకంగా వార్త కథనాలు రాసి చివరకి శ్వాస వరకు జర్నలిస్ట్ గా బ్రతికి చివరి వార్త రాసి ప్రాణాలు వదిలిన జర్నలిస్ట్ షాహిద్ షోయబుల్లాఖాన్ ,మనకు తెలియని చరిత్ర పుటల్లో మిగిలి పోయిన మరో ఉక్కు పిడుగు జర్నలిజానికి నిలువెత్తు నిదర్శనం జర్నలిస్ట్ షాహిద్ షోయబుల్లాఖాన్ 105 జయంతి వేడుకలు.తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలో ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో సదాశివపేట తహసిల్దార్ బాలరాజు,రాష్ట్ర కార్యదర్శి ఘనపురందరశరథ్, జిల్లా అధ్యక్షులు దేవరపల్లి అశోక్, జిల్లా నాయకులు దానం మోహన్,సదాశివపేట నాయకులు బామిని రఘుపతి ,జాకీర్ పాషా,చింత శ్రీనివాస్, బోయిని శేఖర్, వెంకట్, మన్సూర్ హైమద్ ,ఇబ్రహీం, ఉమర్ ఫరూక్,సంగమేశ్వర్, విజయ్ రావు.

# యాంటీ డ్రగ్స్ ఫోరం కన్వీనర్‌గా సంతోష్ రెడ్డి

నాచారం, అక్టోబర్ 17 (నేటి ఫోకస్ న్యూస్ ):




యువతను మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉంచే లక్ష్యంతో నాచారంలో యాంటీ డ్రగ్స్ ఫోరం ఏర్పాటు చేశారు. భారత నేవీ మాజీ సిబ్బంది మామిడాల సంతోష్ రెడ్డిని కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంతోష్ రెడ్డి మాట్లాడుతూ "మాదకద్రవ్యాల వ్యసనాన్ని నిర్మూలించి, ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేస్తాం" అన్నారు. త్వరలో అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరాటే శ్రీరామ్, కనకమెడల రాంబాబు, గడ్డం శ్రీనివాస్, బొడ్డ శివ, కొరపాక అంజి, ఎస్ఎస్ఎస్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# బీసీ బందుకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు




మిర్యాలగూడ అక్టోబర్ 17(ఫోకస్ న్యూస్)

బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు జరిగిన అన్యాయానికి నిరసనగ శనివారం జరిగే బీసీ జేఏసీ సంఘాలు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బందుకు పూర్తి మద్దతు ఇస్తామని మిర్యాలగూడ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. 18న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే తెలంగాణ బందులో పల్లె పట్నం బందు జరగాలని ఈ బందులో ఊరు వాడ కదలాలని మిర్యాలగూడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ బీసీ ముఖ్య నేతలు అన్నారు,బీసీ రిజర్వేషన్లు సాధించడం ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు కాదని తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెల్లి బీసీల భవిష్యత్తుకు బాటలు వేసుకునేలా బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో,అన్నబిమోజు నాగార్జున చారి,మట్టపల్లి సైదులు, చిర్ర మల్లయ్య,బాల సత్యనారాయణ,వెంకటేశ్వర్లు, పిన్నబోయిన శ్రీనివాస్,ఎండి షోయబ్,కనకయ్య ,నాగయ్య, పిసికే ప్రసాద్ నాగేశ్వరరావు,రఫీ, నాగార్జున సైదాచారి, ఈశ్వర చారి ,నాగరాజు,సత్యనారాయణ, రవి,శీను,కొండారపు బ్రదర్స్ ,అంజన్ రాజు,చిరంజీవి, పందిరి వేణు,సాయన్న,దోనేటి సైదులు,జంజీరాల నాగరాజు,బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నది బిజెపియే : ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డుకుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ చేస్తే గవర్నర్ ద్వారా ఆమోదించకుండా అడ్డుకొని బీసీలకు తీవ్ర నష్టం చేశారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం తరఫున అఖిలపక్షంగా వెళ్లి ప్రధానమంత్రిని కలిసి రిజర్వేషన్ అంశంపై చర్చించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పదేపదే ప్రయత్నిస్తే అపాయింట్మెంట్ ఇవ్వడం లేదని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్ అంశంపై కేంద్రం నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకిస్తూ నేడు రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన బీసీ బంద్ కు కాంగ్రెస్ పార్టీ తరఫున కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సిజె గవాయి పై దాడికి ఉప్పల్‌లో ఎమ్మార్పిఎస్ నిరసన

ఉప్పల్, అక్టోబర్ 17(నేటి ఫోకస్ న్యూస్):




సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయిపై దాడిని ఖండిస్తూ ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఉప్పల్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన నిర్వహించారు. కార్యక్రమాన్ని కోరపాక అంజి మాదిగ నేతృత్వం వహించారు. జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ“ఇది కేవలం వ్యక్తిపై దాడి కాదు. న్యాయవ్యవస్థ, దళిత సమాజం, రాజ్యాంగంపై ముప్పు. తక్షణమే చర్యలు తీసుకోవాలి.” వినతిపత్రం తహసీల్దార్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్లా సంతోష్, బండారి సాయి మాదిగ, శివ మాదిగ, రాజు మాదిగ పాల్గొన్నారు.

# బీసీ బంద్ కు సంచార ముస్లిం సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు

### సంచార ముస్లిం సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మౌలాలి

మాడ్గులపల్లి అక్టోబర్ 17(ఫోకస్ న్యూస్)



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసంనేడు బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు తెలంగాణ సంచార ముస్లిం సంక్షేమ సంఘం తమ సంపూర్ణమద్దతుప్రకటిస్తుందని సంచార ముస్లిం సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మౌలాలి తెలిపారు. శుక్రవారం స్థానికంగాఆయనమాట్లాడుతూ బీసీలకు రాజ్యాంగబద్ధ హక్కులుకల్పించి ,చట్టసభలలోసముచితస్థానంకల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి కృషి చేయాలన్నారు. బీసీ జేఏసీ చేపడుతున్న ఉద్యమం సమాజ హక్కుల సాధన దిశగా ముందడు వేయాలనిఆయనఆకాంక్షించారు. బీసీలకు తగిన గౌరవం, ప్రాధాన్యం రావాలంటే సబ్బండ కులాలకు చెందిన అందరం ఒక్కటైబీసీబంద్‌ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన బంద్ కు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీ య పార్టీలు ప్రజా య-ంవజన విద్యార్థి మహిళ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించడం శుభసూచకం అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించే పార్టీలను నాయకులను రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పి బీసీ వర్గాల ఐక్యతను చాటి చెప్పాలనిఆయన కోరారు.

## బీసీ బందుకు మాడుగులపల్లి సిపిఎం పార్టీ పూర్తి మద్దతు: మండల కమిటీ

వేములపల్లి అక్టోబర్ 17(ఫోకస్ న్యూస్)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాకుండా ఆపుతున్న కేంద్ర ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా శనివారం జరిగే రాష్ట్ర బందుకు రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు మాడుగులపల్లి సిపిఐ(ఎం)పార్టీ సంపూర్ణ మద్దతిస్తున్నదని మండల కమిటీ ప్రెస్ నోట్ విడుదల చేసింది ఈ సందర్భంగా మండల వ్యాప్తంగ ఉన్న సిపిఎం కార్యకర్తలు అందరు స్వచ్ఛందంగ మండల బంద్ లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా సిపిఐ(ఎం) మండలం కమిటీ కోరింది

## బంధును విజయవంతం చేయాలి.. ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ అక్టోబర్ 17(ఫోకస్ న్యూస్)



స్థానిక సంస్థల్లో బీసీ లకు 42% రిజర్వేషన్ సాధనకై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ బందుకు మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాపారస్థులు,ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థల వారు,ప్రజలు,కుల సంఘాల,ఉద్యోగ సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,ఇంచార్జులు,మరియు కార్యకర్తలు సంపూర్ణ మద్దతు తెలియజేసి బంధును విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్ పిలుపునివ్వడం జరిగింది.

# బీసీ వర్గాల హక్కుల సాధన కోసం రాష్ట్ర బంద్ కు JAC కన్వీనర్ కొప్పెరి వెంకట హరిహర కిషన్

ఫోకస్ న్యూస్ ప్రతినిధి : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ అక్టోబర్. 17



బీసీ వర్గాల హక్కుల సాధన కోసం 18-10-2025 శనివారం చేపట్టిన రాష్ట్రవ్యాప్త బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతుతో జిల్లా ప్రజలు బంద్ ను విజయవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా బీసీ కుల సంఘాల %జీూజ% కన్వినర్ కొప్పెరి వెంకట హరి హర కిషన్ పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్రవ్యాప్త బంద్ ఒక శాంతియుత నిరసన రూపమని,బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీల శ్రేయస్సు కోసం పోరాటం 42% రిజర్వేషన్లు సాధించేవరకు కొనసాగుతుందని,ఇది సమాజ అభివృద్ధి కోసం ఒక ఆవశ్యక దశ అని పేర్కొన్నారు. ప్రజలు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు,అన్ని బీసీ కుల సంఘాలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని బీసీ సమాజ ఐక్యతను చాటాలన్నారు. బీసీల సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఈ ఉద్యమం నిరాటానకంగా సాగుతుందన్నారు.